www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలి

### డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు మడియం చిన్ని



**బద్వేల్,జులై03.అక్షర టైమ్స్:–** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చిందని హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు మడియం చిన్ని అన్నారు.శుక్రవారం ఉదయం అట్లూరు మండల కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు సమావేశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఊరువాడ తిరుగుతూ యువతి యువకులకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామన్నారని ఇంతవరకు అమలు చేయలేదన్నారు.అలాగే రాష్ట్రంలో వివిధ శాఖలలో ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఆ హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని లేనిపక్షంలో నిరుద్యోగ యువతీ యువకులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.ఈ సమావేశంలో నిరుద్యోగ యువకులు గోపాలయ్య, భాస్కర్,చిన్నయ్య, బాలకృష్ణ, అజయ్ విష్ణువర్ధన్ భానుతేజ గోపాలకృష్ణ వెంకటయ్య కృష్ణయ్య,అంజి,ఉదయ్,రామ్ చరణ్,మల్లికార్జున, అఖిల్, అనిల్,నాని,చందు, కిరణ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అబ్జర్వర్ చిలకం మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన దాసరి రవిశంకర్

### పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**వేంపల్లె,జూలై03.అక్షర టైమ్స్:–** జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ పార్లమెంట్ అబ్జర్వర్ చిలకం మధుసూదన్ రెడ్డిని శుక్రవారం కడపలోని హరిత హోటల్‌లో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో సమన్వయం పెంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధిలో నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అలాగే దాసరి రవిశంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నాయకత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు ఆలూరు జగదీష్, నాయకులు నాగ మల్లిఖార్జున, హరినాథ్, ఉదయ్, వెంకట రమణ, రాము నాయక్, జగన్ నాయక్, వీర మహిళలు రాజేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణతో డెంగ్యూ వ్యాధిని అరికడదాం

### డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య



**బద్వేల్,జులై03.అక్షర టైమ్స్:–** బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం భాగంగా తిరువెంగలాపురం సచివాలయం పరిధిలోని తిరువెంగల పురం నందు డెంగ్య మాసం సందర్భంగా డెంగ్యూ వ్యాధి యొక్క లక్షణాలు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య వివరించారు.అదేవిధంగా విలేజి హెల్త్ క్లినిక్ నందు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారం, చంద్రన్న చికిత్స ప్రాముఖ్యతను ఆసుపత్రుల కాన్పులు, 108, 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ గురించి జననీ సురక్ష యోజన పథకం గురించి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమమునకు హెల్త్ సూపర్వైజర్ సులోచన హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు,ఏ ఎన్ యం వాణి శ్రీ, విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిస్తా,మహాలక్ష్మి ఆశలు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రిని కలిసిన విజయమ్మ ,రితేష్ రెడ్డి



**బద్వేల్,జులై03.అక్షర టైమ్స్:–** కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లి వద్ద జె.యస్.డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ నిర్మాణపనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ముఖ్య మంత్రిని కలిసిన డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్, జులై 03. అక్షర టైమ్స్:–**కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లి వద్ద జె.యస్.డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ నిర్మాణపనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి స్వాగతం పలికారు.ఎన్నికల ముందు

# ఆహార భద్రత పథకాలపై రాష్ట్ర కమిషన్ తనిఖీలు



**నంద్యాల,జూలై03.అక్షర టైమ్స్:–** జాతీయ ఆహార భద్రతా చట్టం–2013 అమలు తీరును పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చి. విజయ ప్రతాప్ రెడ్డి శుక్రవారం నంద్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పగిద్యాల, నందికొట్కూరు, మిడుతూరు, గడివేముల, నంద్యాల మండలాల్లో రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, హాస్టళ్లను తనిఖీ చేసి అమలుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, హాస్టళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన ఆహార మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని వార్డెన్లకు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా పౌర సరఫరాల అధికారి జ్యోతి రవిబాబు, సివిల్ సప్లయిస్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, విద్యాశాఖ, ఐసీడీఎస్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### అధ్యక్షులుగా సందీప్ కుమార్,కార్యదర్శి గా మేడా చంద్రశేఖర్, కోశాధికారి గా సురేష్ ప్రమాణ స్వీకారం



**నంద్యాల,జులై03.అక్షర టైమ్స్:–** నంద్యాల లయన్స్ క్లబ్ 2026 –27 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం రామకృష్ణ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ లతో పాటు మిగిలిన కార్యవర్గంతో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ప్రమాణస్వీకారం చేయిస్తారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు అతిథులుగా పాల్గొంటున్నారు.శుక్రవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ తో పాటు గత సంవత్సర కాలంగా సేవలందించిన అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడిన సందీప్, మేడా చంద్రశేఖర్, సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు. గత సంవత్సర కాలంగా నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరించిన సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ 100 సేవా కార్యక్రమాలను నిర్వహించి నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతిష్టను ఇనుమడింప చేశారని అభినందించారు.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ,విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# ఆక్సిజన్ సిలిండర్ లేకుండా ఈ రైలు ఎక్కలేరయ్యో ప్రపంచంలోనే అత్యంత సాహసోపేత ప్రయాణం ఎక్కడో తెలుసా..?



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు మార్గంలో ప్రయాణించడం అంటే అది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, అదొక గొప్ప సాహసం. సముద్ర మట్టానికి వేల అడుగుల ఎత్తులో, మేఘాల మధ్య సాగే ఈ అద్భుత రైలు ప్రయాణం గురించి వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉన్నా, ఈ ప్రయాణానికి గుండె ధైర్యం మాత్రం పుష్కలంగా ఉండాలండోయ్..! ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే లైన్‌గా పేరుగాంచిన క్వింగ్హై–టిబెట్ రైల్వే మార్గం అద్భుతాలకు నిలయం. దాదాపు 1,956 కిలోమీటర్ల పొడవున్న ఈ రైలు మార్గం ప్రయాణికులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది. ఈ ప్రయాణంలో రైలు సగటున 4,000 మీటర్ల (సుమారు 13,123 అడుగులు) ఎత్తులో పరుగులు తీస్తుంది. ప్రయాణంలో అత్యున్నత పాయింట్ అయిన 'టాంగులా పాస్' వద్ద రైలు ఏకంగా 5,072 మీటర్ల (16,640 అడుగుల) ఎత్తుకు చేరుకుంటుంది. ఆ సమయంలో మనం భూమిపై ఉన్నామా లేక ఆకాశంలో విహరిస్తున్నామా అన్నంత అనుభూతి కలుగుతుంది.

**ప్రాణవాయువు పడిపోయే ఎత్తులో అత్యాధునిక రక్షణ..**

సాధారణంగా ఇంత ఎత్తులో ఆక్సిజన్ స్థాయిలు భూమిపై కంటే 40 శాతం తక్కువగా ఉంటాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టతరంగా మారుతుంది. అందుకే ఈ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రైలులో రెండు రకాల ఆక్సిజన్ వ్యవస్థలు పనిచేస్తాయి. ఈ వ్యవస్థల ద్వారా రైలు లోపల ఆక్సిజన్ పరిమాణాన్ని బయటి వాతావరణం కంటే 23 శాతం అదనంగా పెంచుతారు. అయినప్పటికీ, రైలు గరిష్ట ఎత్తుకు చేరుకున్నప్పుడు ప్రయాణికుల సీట్ల పైన ఉండే ఆక్సిజన్ మాస్కులు వాటంతట అవే కిందకు వస్తాయి.

# టీవీ చోరీ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు

### రూ.2 వేల జరిమానా విధించిన కోర్టు

### వివరాలు వెల్లడించిన సీఐ టి.నరసింహులు



**వేంపల్లె,జూలై03.అక్షర టైమ్స్:–** వేంపల్లి పట్టణంలోని ఓ షాపులో టీవీ చోరీ చేసిన కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ పులివెందుల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం తీర్పు వెలువరించినట్లు సీఐ టి. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు.. 2025 నవంబర్ 17న స్థానిక పట్టణంలోని ఓ షాపు షట్టర్‌ను పగులగొట్టి, గోడకు అమర్చిన సుమారు రూ.12 వేల విలువైన టీవీని అపహరించారు. ఈ ఘటనపై బాధితుడు కల్లూరి హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేంపల్లి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పులివెందుకు చెందిన మలిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి (37)ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి చోరీకి గురైన టీవీని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐ ఈ. తిరుపాల్ నాయక్ చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. మధుసూదన ఆచారి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ షేక్ బాబాఫకృద్దీన్, దర్యాప్తు అధికారి ఎస్ఐ ఈ. తిరుపాల్ నాయక్, కేసును పర్యవేక్షించిన సీఐ టి. నరసింహులు లను జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ అభినందించారు.

# చిలకం మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన పోతిరెడ్డి చలపతి



**వేంపల్లె,జూలై03.అక్షర టైమ్స్:–** జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ పార్లమెంట్ పర్యవేక్షకులు చిలకం మధుసూదన్ రెడ్డిని శుక్రవారం కడపలోని హరిత హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడు, ఇడుపులపాయ గ్రామానికి చెందిన పోతిరెడ్డి చలపతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి చిలకం మధుసూదన్ రెడ్డి అందిస్తున్న సేవలు, క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పోతిరెడ్డి చలపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుర్రప్ప, వల్లి, సాయి, కొండయ్య, సూర్యనారాయణ, మారుతి, ప్రసాద్, యువరాజ్, ఉమర్, వీర మహిళ వరలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

# గండిక్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలకు జర్మన్ షెడ్ ఏర్పాటు చేయాలని వినతి

### టీటీడీ అధికారులకు వినతిపత్రం అందజేసిన ఆలయ అధికారులు



**చక్రాయపేట,జూలై03.అక్షర టైమ్స్:–** గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆగస్టు 13 నుంచి ప్రారంభమయ్యే శ్రావణమాస ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్ల కోసం ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీ.టెక్ రవి) సూచనల మేరకు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ప్రధాన అర్చకులు కేసరి స్వామి లు కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజినీరింగ్ విభాగ అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రావణమాస ఉత్సవాలకు భక్తుల సౌకర్యార్థం జర్మన్ షెడ్ ఏర్పాటు చేయడంతో పాటు 50 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై టీటీడీ అధికారులు సానుకూలంగా స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాంతీయ సంయుక్త కార్యనిర్వాహణాధికారి మహేశ్వర్ రెడ్డిని కలిసి గండిక్షేత్రం ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.


# నూతన భవన నిర్మాణానికి రూ.15 వేల విరాళం

### సేవాసమితికి చెక్కు అందజేసిన జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి



**వేంపల్లె,జూలై03.అక్షర టైమ్స్:–** స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి రూ.15 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజుకు రూ.15 వేల చెక్కును అందించారు. అనంతరం జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిస్వార్థంగా అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. నూతన భవనం త్వరగా పూర్తై మరింత మంది అవసరమైన వారికి సేవలు అందించే కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, భవన నిర్మాణానికి విరాళం అందించిన మాచిరెడ్డి రవికుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు పుల్లగూర అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## భారీగా పెరగనున్న ఉద్యోగుల
## జీతాలు కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్..



బ్యాంక్ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ ప్రక్రియను మొదలుపెట్టనుంది. గతంలో తరహాలో ఏళ్ల పాటు కాకుండా 12 నెలల్లో ప్రక్రియ పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్. వీరి జీతాలు భారీగా పెరగనున్నాయి. 13వ ద్విపక్ష ఒప్పందం కోసం చర్చలను తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు తమ జీతాల కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రాబోయే 12 నెలల్లో వేతన సవరణ ప్రక్రియ ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం వేతన సవరణ ప్రక్రియను ఖరారు చేయాలని సూచించింది. 2017 నవంబర్ 1 నుంచి వేతన సవరణ ప్రక్రియ అమలు చేయాలని ఆర్థిక సేవల విభాగం బ్యాంక్ అధిపతులకు లేఖ రాసింది. ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లతో పాటు గరిష్టంగా 12 నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో వేతన సవరణ ప్రక్రియ అనేది సంవత్సరాలు తరబడి సాగుతూ ఉండేది. అధికారిక నియమనిబంధనలను సవరించడానికి చాలా సమయం పట్టేది. దీంతో ఉద్యోగుల్లో అసంతృప్తి ఉండేది. కానీ ఈ సారి ఆర్థిక శాఖ వ్యూహం మార్చింది. ఒప్పందంతో పాటు సంబంధిత నియమాలన్నీ ఒకేసారి సవరించే ప్రక్రియను చేపట్టనుంది. సకాలంలో ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా ఉద్యోగులు తదుపరి గడువు తేదీ నుంచే సవరించిన వేతనాల ప్రయోజనం పొందగలరని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డ్ స్థాయి పనితీరును సాధించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 లక్షల కోట్లు సాధించగా.. 2024లో రూ.1.41 లక్షల కోట్లు సాధించాయి. ఇక 2025లో రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంటాయని బ్యాంకులు అంచనా వేశాయి. ప్రభుత్వ బ్యాంకులు లాభాల్లో ఉండటంతో ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలని, దీని వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ రంగం అనేది వెన్నెముక అని, ఉద్యోగులకు మెరుగైన జీతభత్యాలు అందించడం వల్ల వారి నైతిక స్థైర్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా విశ్వసిస్తోంది.

## బంగారం ధరలపై ఎగిరి గంతేసే వార్త..
## రాబోయే వారంలో మరింత తగ్గనున్న ధరలు..?



బంగారం కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్ అందనుందా..? రాబోయే వారంలో ధరలు తగ్గనున్నాయా..? అంటే అవుననే అంటున్నారు నిపుణులు. ఫెడ్ సమావేశం, ఇరాన్-అమెరికా మధ్య చర్చలపై అనిశ్చిత నెలకొంది. అలాగే డాలర్ క్రమక్రమంగా బలపడుతోంది. దీంతో ధరలు మరింత పడిపోతాయని అంటున్నారు. బంగారం, వెండి ధరలు మరింత చౌకగా మారనున్నాయా..? రాబోయే వారంలో ధరలు మరింత తగ్గనున్నాయా..? అంటే అవుననే వార్తలు నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూ వస్తోన్నాయి. దీంతో రాబోయే వారంలో కూడా పతనం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తారు. రాబోయే వారంలో గోల్డ్,సిల్వర్ ధరలు ఒత్తిడిలో కొనసాగవచ్చని అంటున్నారు. ఇందుకు అనేక కారణాలు కూడా చెబుతున్నారు. ఫెడ్ సమావేశం, యూఎస్-ఇరాన్ మధ్య చర్చలు, డాలర్ బలపడటం వల్ల గోల్డ్ రేట్లలో పతనం చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై ఇన్వెస్టర్లు ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో బంగారం ధరలపై దీని ప్రభావం పడే అవకాశముందని అంటున్నారు.

ఉద్రిక్తతలు పెరిగితే..

ఇక డాలర్ బలంగా ఉండి అంతర్జాతీయంగా ఉద్రిక్తలు తగ్గితే గోల్డ్ రేట్లు భారీగా తగ్గే అవకాశముంది. ఇక వెండి ధరల్లో కూడా అస్థిరత కొనసాగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్ర బ్యాంకులు మృదువైన సంకేతాలు ఇచ్చినా లేదా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినా పసిడి ధరలు పుంజుకోవచ్చని అంటున్నారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గితే బంగారం, వెండి ధరలు భారీగా కుప్పకూలే అవకాశముందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై డిమాండ్ తగ్గుతుంది. దీని వల్ల ధరలు తగ్గుతాయని అంటున్నారు. అదే ఉద్రిక్తతలు పెరిగే మాత్రం ధరలు పెరిగే అవకాశముంటుందని నిపుణులు అంచనా వేస్తారు. అలాగే ఇరాన్ హోర్ముజ్ జలసంధిపై పరిమితులు విధించింది. అక్కడ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న టెన్షన్

హర్ముజ్ జలసంధి వద్ద టెన్షన్ వాతావరణం ఉండటంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరిగి మార్కెట్ అస్థిరత పెరిగే అవకాశాలుంటాయని చెప్పవచ్చు. ఇక ఏప్రిల్ 29వ తేదీన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం జరగనుంది. వడ్డీ రేట్లు, ఆర్థిక సూచిలు, ద్రవ్యోల్బణంపై ఫెడ్ వైఖరిని బట్టి మార్కెట్లు ప్రభావితం అవుతాయి. ఫెడ్ కఠిన వైఖరి ప్రదర్శిస్తే డాలర్ బలపడుతుంది. దీని వల్ల బంగారం, వెండిపై ఒత్తిడి మరింత పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,040 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,41,200 వద్ద ట్రేడవుతోంది.

## బ్యాంకు అకౌంట్ లేకున్నా గూగుల్
## పేతో పైసలు పంపొచ్చు ఎలా అంటే..?




బ్యాంకు ఖాతా ఉంటేనే యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు.. ఇది ఇప్పటివరకు మనందరికీ తెలిసిన రూల్.. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. మీ దగ్గర బ్యాంకు అకౌంట్ లేకపోయినా, మీరు గూగుల్ పే ద్వారా చిటికెలో పేమెంట్స్ చేయొచ్చు. ఇది ఎలా సాధ్యం అనుకుంటున్నారా..? గూగుల్ పే తీసుకొచ్చిన సరికొత్త యాప్షన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మన దేశంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. ఫోన్ పే, గూగుల్ పే వచ్చాక నగదు వాడకమే లేకుండా పోయింది. అయితే ఇప్పటి వరకు ఉన్న ఒకే ఒక్క నిబంధన ఏంటంటే.. యూపీఐ ద్వారా డబ్బులు పంపాలన్నా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నా ఖచ్చితంగా బ్యాంకు ఖాతా ఉండాలి. కానీ దేశంలోని అత్యధిక శాతం మందికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులకు, విద్యార్థులకు సొంతంగా బ్యాంకు అకౌంట్స్ ఉండవు. ఈ అడ్డంకిని తొలగిస్తూ టెక్ దిగ్గజం గూగుల్ పే ఒక సంచలన ఫీచర్‌ను తీసుకువచ్చింది. అదే పాకెట్ మనీ.

### ఏమిటీ పాకెట్ మనీ ఫీచర్..?

ఈ ఫీచర్ ద్వారా ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతాను మరొకరి గూగుల్ పే ఖాతాకు లింక్ చేయవచ్చు. అంటే అకౌంట్ ఉన్న వ్యక్తి తన ఖాతా నుంచి కొంత యాక్సెస్‌ను అకౌంట్ లేని వ్యక్తికి ఇస్తాడు. తద్వారా రెండో వ్యక్తి తన ఫోన్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేసినా ఆ సొమ్ము మాత్రం మొదటి వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచే డెబిట్ అవుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరికీ సొంత అకౌంట్ ఉండాలనే నిబంధన లేకుండానే డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు.

ఈ ఫీచర్‌ను సెటప్ చేయడం ఎలా..?

ఈ ప్రక్రియ చాలా సులభంగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

అకౌంట్ ఉన్నవారు: మీ గూగుల్ పే యాప్‌లోకి వెళ్లి.. పాకెట్ మనీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ కాంటాక్ట్ లిస్ట్ నుండి ఎవరినైతే లింక్ చేయాలనుకుంటున్నారో వారి నంబర్‌ను సెలెక్ట్ చేయాలి.

అకౌంట్ లేనివారు: మీరు ఎంపిక చేసిన వ్యక్తి ఫోన్‌లో కూడా గూగుల్ పే యాప్ ఉండాలి. వారికి ఒక ఇన్విటేషన్ లింక్ వెళ్తుంది, దానిని వారు యాక్సెప్ట్ చేయాలి.

రిలేషన్‌షిప్: సెటప్ చేసే సమయంలో సదరు వ్యక్తితో మీకు ఉన్న రిలేషన్ ఏంటో చెప్పాలి.

లిమిట్ సెట్టింగ్: ఒక నెలలో వారు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో మీరు ముందే నిర్ణయించవచ్చు.

# జిల్లా అభివృద్ధికి సోషల్ మీడియా తోడ్పాటు అవసరం






**నంద్యాల, జూలై 03. అక్షర టైమ్స్:-** జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రచారంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నంద్యాల జిల్లాలోని అహోబిలం, మహానంది, యాగంటి, శ్రీశైలం, నవనందులు వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలతో పాటు ఉద్యానవనం, సమీకృత వ్యవసాయం, పీఎం సూర్యఘర్ పథకం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, నల్లమల తేనె, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు, జిల్లాలోని పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించి పరిశుభ్రతను ప్రతి ఒక్కరి జీవనశైలిగా మార్చేలా ప్రచారం చేయాలని కోరారు. నంద్యాల జిల్లా అభివృద్ధి, ప్రత్యేకతలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందేలా సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

# 12 వ పిఆర్సీ కమిటీ నియమించి,ఐఆర్ తక్షణం ఇవ్వాలి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్



**బద్వేల్,జులై03.అక్షర టైమ్స్:-** ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 వ పిఆర్సీని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బకాయిలను, డిఏలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం చెన్నూరు మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆ సంఘ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారని, అయితే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్యలను పరిష్కరించడాన్ని విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు అలాగే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 25 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నా పాలకులు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి ఆమోదం పొందినప్పటికీ కాలయాపనలో ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై ఉద్యోగులకు వైద్యం అందడం లేదన్నారు. నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వ అలసత్వం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహించాలని కోవడం తగదన్నారు. విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక చట్టం 23(1) సవరణకు కృషి చేయాలని కోరారు. చట్ట సవరణ జరిగే వరకూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ పరీక్షను, ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చెప్పకపోతే పోరాటానికి సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు రవూఫ్ భాషా, ఎల్లేశ్వర రావు, జి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోళ్ళ రాజేష్ ని పూర్ణ కుంభంతో నిమిషాంబ దేవి ఆలయంలోకి స్వాగతం పలికిన ప్రధాన అర్చకులు

### గోళ్ళ రాజేష్ ని పూలమాలలు, శాలువాలతో ఘణంగా సమన్మానించి అమ్మవారి ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రం ను అందించారు నిమిషాంబ అమ్మ వారి దేవస్థానం కమిటీ..





**నంద్యాల,జులై03.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని చెరువు కట్ట వద్ద వెలసిన శ్రీ శ్రీ నిమిషంబాద్ దేవి అమ్మవారి ఆలయము కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు నంద్యాల వాసి అయిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్ శ్రీ శ్రీ నిమిషాంబ దేవి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని శ్రీశ్రీ నిమిషాంబ దేవి అమ్మవారిని,పరమేశ్వరుని, బంగారమ్మ దేవి తల్లి ఆశీస్సులను పొందారు గోళ్ళ రాజేష్.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు ప్రధాన అర్చకులు గోళ్ళ రాజేష్ ని పూర్ణకుంభంతో దేవాలయంలోకి ఆహ్వానం పలికారు. అదేవిధంగా నిమిషంబ దేవి అమ్మవారిని పరమేశ్వరుడి ఆశీస్సులతో పాటు బంగారమ్మ దేవి తల్లి ఆశీస్సులను ప్రధాన అర్చకులు పవిత్రమైన మంత్రోచ్చారణలతో గోళ్ళ రాజేష్ కు అమ్మవారి ఆశీస్సులు స్వామివారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని రాబోవు కాలంలో గోళ్ళ రాజేష్ మరింత నంద్యాల నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరియు ఇంకా ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని గోళ్ళ రాజేష్ శ్రీ శ్రీ నిమిషాంబ దేవి అమ్మవారి ఆశీస్సులతో మరింత అభివృద్ధిలోకి రావాలని వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలనిమనీ ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ కార్యక్రమాలు చిరస్థాయిగా ప్రజలందరికీ చేరాలని ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గోళ్ళ రాజేష్ ని ఆశీర్వచనాలు అందించారు ఆలయం అభివృద్ధికి 500000/-లక్షల ఆర్థిక సాయం చేయడం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకున్న గోళ్ళ రాజేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు గోళ్ళ రాజేష్ ని తన కుటుంబంలోని సోదరుడుగా భావించి గోళ్ళ రాజేష్ ని పూలమాలు,శాలువలతో ఘనంగా సత్కరించి అమ్మవారి గుర్తును బహుకరించారు.

# వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌పై మరో అప్డేట్..
# కేవలం 4 గంటల్లోనే ప్రయాణంఈ రూట్లోనే..













వందే భారత్ బుల్లెట్ రైళ్లను వచ్చే ఏడాదిలో వచ్చే ఏడాదిలో ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఈ రైళ్లు అత్యంత వేగంగా ప్రయాణిస్తాయి. ప్రస్తుతం ఉన్న వందే భారత్ రైళ్ల తరహాలోనే వీటి డిజైన్ అనేది ఉంటుంది. కానీ బుల్లెట్ రైళ్ల వేగాన్ని ఇవి కలిగలి ఉంటాయి.

రైల్వేశాఖ వచ్చే ఏడాదిలో బుల్లెట్ రైళ్లను తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ బుల్లెట్ రైళ్లను తీసుకురానుంది. ఇప్పటికే వందే భారత్, వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉండగా.. ఇప్పుడు వందే భారత్ బుల్లెట్ రైళ్లను కూడా ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంగా ఇవి ప్రయాణిస్తాయి. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు

**1 / 5**

ఇటీవల బెంగళూరులోని బీఈఎంఎల్ ప్లాంట్‌ను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిత్య కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఇది ప్రత్యేక కాంప్లెక్స్ కాగా.. ఇక్కడ బీ28 అని పిలవబడే భారత్ మేడ్ బుల్లెట్ ట్రైన్ సెట్ తయారుకానుంది. ఇక్కడ హైస్పీడ్ రూళ్లు, బీ28 రైళ్లు తయారుచేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో తయారయ్యే బీ28 ట్రైన్ సెట్‌ను వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు.

**2 / 5**

స్వదేశీ టెక్నాలజీతో ఈ వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ ట్రైన్ చూడటానికి వందే భారత్ రైలు తరహాలో ఉంటుంది. కానీ బుల్లెట్ రైలు వేగాన్ని పోలి ఉంటుంది. దీని వల్ల ఈ రైలుకు వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు. ఈ ట్రైన్ తయారీని వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

3 / 5

మరోవైపు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. బీ28 బుల్లెట్ రైలు అనేది స్వయం సమృద్ధి గల వెర్షన్ అని, బీఈఎంఎల్, ఐసిఎఫ్ సంయుక్తంగా డిజైన్ చేశాయన్నారు. బీఈఎంఎల్‌లోనే దీని తయారీ జరుగుతుందని, బుల్లెట్ రైళ్ల తయారీ కోసమే ప్రత్యేకంగా ఆదిత్య కాంప్లెక్స్ రూపొందించామన్నారు. ఇక్కడ అత్యాధునిక యంత్రాలు ఉంటాయని, అవి అత్యంత ఖచ్చితత్వంతో పని చేస్తాయన్నారు. దీనికి అనుగుణంగానే ఇక్కడ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు.

**4 / 5**

వందే భారత్ బుల్లెట్ రైలు బెంగళూరు నుంచి చెన్నైకు 73 నిమిషాల్లో చేరుకుంటుంది.